# Sri A Suresh,

# Founder General Secretary, VARWA


## passed away

With deep sense of anguish and sorrow, we received the information about the untimely demise of **Sri A. Suresh**, Ex Medical Representative HAL, former State Treasurer of APMSRU, and Founder General Secretary of VARWA on 11.03.2024 morning at Hyderabad.

VARWA – NIVAS conducted a Condolence Meeting today, 19.03.2024 in Alluri Sitarama Raju Vignana Kendram. The meeting was presided over by Sri B Gurappa, President, NIVAS. Sri Ch LN Sastry, Founder President, VARWA garlanded the portrait of Suresh. Sri A Aja Sarma, General Secretary, Uttarandhra Abhivruddhi Vedika, Sri GS Rajeswara Rao from Alluri Sitarama Raju Vignana Kendram, KVP Chandramouli, City Secretary, APMSRU and Sri Ch LN Sastry, BB Ganesh, General Secretary, VARWA spoke in the meeting which was attended by members of VARWA – NIVAS and senior persons who were his close associates in the movement here.

The speakers and participants recollected the memories of his association with them till his departure from the city of Visakhapatnam and paid rich tributes to the departed leader.

**General Secretary. VARWA**




## సంతాప తీర్మానం

శ్రీ అనుముకొండ సురేష్ మరణ వార్త చాలా బాధ కలిగించింది. స్వతహాగా సురేష్ చాలా సౌమ్యుడు. స్నేహశీలి. సురేష్ HAL లో మెడికల్ రెప్రజెంటేటివ్ గా పని చేసేవారు. వారి సంఘం లో రాష్ట్ర నాయకుడుగా పని చేశారు. ఫార్మా రంగంలో యూనియన్ లో పని చెయ్యడం అంటే ఎంతో కష్టం. ఉద్యోగం లో చేరిన రోజునే తేదీ లేకుండా రాజీనామా పత్రాన్ని యాజమాన్యం తీసుకుంటుంది. ప్రజలకు అతి చవకగా మందులిచ్చే HAL, IDPL వంటి కంపెనీ లను ఎలాగయినా మట్టు పెట్టాలని ప్రైవేట్ కంపెనీ లు తీవ్రంగా ప్రయత్నిస్తున్న రోజులవి. అలాంటి  కష్టమైన రోజుల్లో కూడా సమయం వచ్చినప్పుడు యాజమాన్యం తో చాలా కఠినంగా వ్యవహరించే వాడు సురేష్. యూనియన్ అక్కౌంట్స్ పక్కా గా నిర్వహించే వాడు. సభ్యులతోనూ, వారి కుటుంబ సభ్యులతోనూ చాలా ఆత్మీయంగా మెలిగే వాడు. ఎంతో దీక్ష, పట్టుదల, క్రమశిక్షణతో సురేష్ APMSRU కి మంచి నాయకత్వం అందించ గలిగాడు.

కార్మికోద్యమం లో పని చేసిన అనుభవంతో తదనంతర కాలంలో సిటీ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శిగా పని చేశారు. ఆ సమయంలో మురికివాడల్లో వుండే పేదల సమస్యలపైన, విలీన ప్రాంతాల ప్రజల మౌలిక వసతుల కోసం  పని చేశారు. ఆ కృషి ఫలితంగా ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాల సమస్య మీద మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసు వద్ద నిర్వహించిన ధర్నాలో పది వేలకి పైన ప్రజలు పాల్గొని దరఖాస్తులు సమర్పించారు. అప్పటి నుండి నేటి వరకు GVMC వద్ద అంత పెద్ద ధర్నా జరగలేదు. సురేష్ లోని నాయకత్వ పటిమ, క్రమశిక్షణ, దీక్షాదక్షతలు చూసి ఆయనను 9 వ వార్డు కార్పొరేటర్ గా స్థానికులు నిలబెట్టారు. డాక్టర్లు, లాయర్లు సైతం మద్దతు నిచ్చారు. స్వతంత్ర్య అభ్యర్ధిగా సురేష్ మంచి పోటీ నిచ్చారు. పేద, మధ్య తరగతి ప్రజల మరియు మేధావుల మన్నన పొందారు.

ఆ తర్వాత ChLN Sastry గారు, G Vijay Kumar గారు, సురేష్ తదితరులు కలిసి అప్పటి మన MLC(Progressive Democratic Front) MVS Sarma గారి సలహాపై **వార్వా** ను ఏర్పాటు చేశారు. **ప్రధమ ప్రధాన కార్యదర్శి గా A Suresh వార్వా కి** అపూర్వమైన సేవలందించారు. వార్వా కి ఒక గుర్తింపు తెచ్చారు.

విశాఖ నుండి హైదరాబాద్ షిఫ్ట్ అయి పోయిన తర్వాత కూడా తన సామాజిక కృషి కొనసాగించారు.  శాస్త్రీయ అవగాహనతో మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా నిత్యం పోరాడే సురేష్ పిల్లల్లో ఆలోచన, వివేచనా శక్తి పెంచేందుకు కృషి జరిపే వారు. తుది శ్వాస విడిచే వరకు తన కృషిని కొనసాగించారు. ఆయన మరణించే నాటికి జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ లో ఆరోగ్య విభాగానికి కన్వీనర్ గా సేవలందిస్తున్నారు.

సురేష్ ఉద్యమ గమనంలో అనుక్షణం తన సతీమణి పద్మ, కుమార్తె సువర్ణ మరియు ఇతర కుటుంబ సభ్యుల పూర్తి సహకారం వుంది. ఆయన మనోభావల్ని మన్నించి, అమలు చేసే సంస్కారం, తెగువ వున్నాయి.  మతాచారాలు, క్రతువులను అధిగమించి, తన కోరిక ప్రకారము శాస్త్రీయ పరిశోధనల కోసం సురేష్ పార్థివ శరీరాన్ని భవిష్యత్ తరాలకు ఉపయోగ పడే విధంగా సిద్ధిపేట లోని సురభి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కి దేహదానం చేయడం అత్యంత అభినందనీయం.

నగరంలో ప్రజా సమస్యలపై అకుంఠిత దీక్షతో పని చేసి, వార్వా వృద్ధికి నిర్మాణాత్మక కృషి జరిపిన నాయకుడు శ్రీ A సురేష్ కు వార్వా నివాస్ తరపున అశ్రు నివాళులు అర్పిస్తున్నాము. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తున్నాము.

**సభాధ్యక్షులు**




నివాస్